Office Of The Advisor (communications)
Govt. Of Andhra Pradesh

# విభజన కష్టాలు తీరాలంటే..

# ఆదాయ ఆర్జనే కర్తవ్యం

## అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

అమరావతి, ఏప్రిల్ 18 : రాష్ట్రానికి మరింత ఆదాయాన్ని సముపార్జించేలా కృషి జరపాలని, మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడేలా ఆర్జన శాఖలు సమర్ధవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు నిర్దేశించారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఆదాయ ఆర్జన వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ కంటే ముందున్న రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను, అక్కడ అమలవుతున్న పన్నుల తీరును అధ్యయనం చేసి రాష్ట్రంలోనూ అమలు చేయాలని చెప్పారు. రెవెన్యూ వృద్ధిలో రాష్ట్ర సగటు కన్నా అట్టడుగున వున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. సాధించిన ఫలితాల ఆధారంగా కిందిస్థాయి అధికారులు, సిబ్బంది బదిలీలు ఇక నుంచి చేపట్టాలని స్పష్టం చేశారు.

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఏడు ఆదాయ ఆర్జన శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్ర విభజన కారణంగా నష్టపోయిన ఆదాయాన్ని, లోటును భర్తీ చేసుకోవాల్సి అవసరం వుందన్నారు. విభజనతో సేవల రంగంలో వెనకబడిపోయామని, ముందుగా దానిని అధిగమించాలని చెప్పారు. ఈఏపీకి సంబంధించి కేంద్ర నిధులను దేశంలోని మిగిలిన రాష్ట్రాలకన్నా అత్యధికంగా వినియోగించుకున్నామని, అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్ని విస్మరించరాదని అన్నారు.

ఆదాయ ఆర్జనకు అవకాశం వున్నా, అటవీశాఖ వెనుకబడిపోవడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం నిల్వలను వేలంలో విక్రయించుకోలేక విఫలంకావడం సరికాదని అన్నారు. అటు తమ శాఖ ఆదాయం ఆశించినంతగా లేకపోవడానికి నోట్ల రద్దునే కారణమని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పేర్కొనగా, మిగిలిన రాష్ట్రాలలో నోట్ల రద్దు ప్రభావాన్ని అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేయడంతో పాటు, అవినీతికి ఆస్కారం లేకుండా తీర్చిదిద్దాలని అన్నారు.

ఎక్సైజ్ శాఖ రెవెన్యూ పైనా సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి మద్యానికి ఎవరూ బానిసలు కాకుండా నియంత్రించడం ప్రభుత్వ విధానంగా చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపితే కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. మరోవైపు 22% వృద్ధితో మెరుగైన పనితీరు కనబరిచిన గనులు, భూగర్భ వనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. రాష్ట్రంలోని గనులు, ఖనిజ నిక్షేపాల వాస్తవ స్థితి

తెలుసుకునేలా డ్రోన్ కెమేరాలతో సర్వే త్వరితగతిన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, అలాగే పెండింగ్‌లో వున్న మైనింగ్ అనుమతులను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు.

## సమీక్షలో ముఖ్యాంశాలు

**2016–17 ఆర్థిక సంవత్సరం :**

- కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటా రూ. 26,264 కోట్లు
- కేంద్రం ఇచ్చిన గ్రాంట్ రూ. 24,365 కోట్లు
- 2016–17 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం నుంచి రెవెన్యూ లోటు, రాజధాని నగరం, పోలవరానికి సంబంధించి ఇంకా రావాల్సిన నిధులు రూ. 3,358.96 కోట్లు
- రెవెన్యూ లోటు (2014–15) భర్తీకి కేంద్రం ఇప్పటివరకు అందించినది రూ. 1,176.50 కోట్లు, ఇవ్వాల్సిన మొత్తం రూ. 1,823.50 కోట్లు
- రాజధాని నగరానికి కేంద్రం ఇచ్చినది రూ. 450 కోట్లు, భర్తీ చేయాల్సిన లోటు రూ. 550 కోట్లు
- పోలవరం నిర్మాణానికి అందించిన సాయం రూ. 2,514.54 కోట్లు, భర్తీ చేయాల్సిన లోటు రూ. 985.46 కోట్లు
- ప్రస్తుత ధరల ప్రకారం జీఎస్‌డీపీ రూ. 6,99,307 కోట్లు
- జీఎస్‌డీపీలో 14.65 % వృద్ధి
- పన్ను ఆదాయం రూ. 46,285 కోట్లు, వృద్ధి రేటు 9.81 %
- మొత్తం జీఎస్‌డీపీలో పన్ను ఆదాయం వాటా 6.61 %

**మొత్తం ఆదాయ ఆర్జన శాఖల ఫలితాలు :**

- 2016–17లో 7 ఆదాయ ఆర్జన శాఖల రెవెన్యూ మొత్తం రూ. 46,285.30 కోట్లు
- 2015–16 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే ఆదాయ ఆర్జన శాఖల రెవెన్యూలో 9.81 % వృద్ధి నమోదు
- ఆదాయ ఆర్జన శాఖల రెవెన్యూలో రూ. 16,226 కోట్లతో ముందున్న కృష్ణా జిల్లా రూ. 12,130 కోట్లతో రెండో స్థానంలో విశాఖపట్నం జిల్లా, రూ. 3,648 కోట్ల రెవెన్యూతో మూడో స్థానంలో గుంటూరు జిల్లా

**వాణిజ్య పన్నుల శాఖ :**

- ఆదాయ ఆర్జనలో 12.29 % వృద్ధి సాధించిన వాణిజ్య పన్నుల శాఖ
- వాణిజ్య పన్నుల శాఖ మొత్తం రెవెన్యూ రూ. 33,566.65 కోట్లు

- రెవెన్యూ వృద్ధి రేటులో దేశంలో ఏడో స్థానంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ
- వాణిజ్య పన్నుల ఆదాయంలో రూ. 14,684.58 కోట్లతో ముందున్న కృష్ణా జిల్లా
- వృద్ధిరేటులో 45.95%తో అగ్రస్థానంలో చిత్తూరు జిల్లా

**ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ :**

- ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మొత్తం రెవెన్యూ రూ. 4,644.45 కోట్లు
- 2015–16 కన్నా 2016–17లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ రెవెన్యూలో 5.88 % వృద్ధి
- విశాఖపట్నం జిల్లా నుంచి అత్యధిక రెవెన్యూ
- ఆదాయ ఆర్జనలో మొదటి మూడు స్థానాల్లో విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా జిల్లాలు
- విశాఖపట్నం జిల్లాకు రూ. 502.51 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ. 488.12 కోట్లు, కృష్ణా జిల్లాకు రూ. 487.90 కోట్లు
- రూ. 216.81 కోట్ల రెవెన్యూతో చిట్టచివరిన వున్న విజయనగరం జిల్లా
- ఎక్సైజ్ రెవెన్యూ వృద్ధి రేటులో కర్నూలు జిల్లాకు ప్రథమ స్థానం
- 14.21 % వృద్ధి రేటు నమోదు చేసిన కర్నూలు జిల్లా

**స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ :**

- స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో అంతకుముందు ఏడాది కన్నా వృద్ధిలో – 4.01 % క్షీణత

**అటవీ శాఖ :**

- 2015–16 కన్నా అటవీ శాఖలో 2016–17లో – 49.29 % క్షీణించిన వృద్ధి

**భూ పరిపాలన శాఖ :**

- భూపరిపాలన శాఖ ఆదాయం రూ. 267.90 కోట్లు, వృద్ధి 17.33 %

**రవాణా శాఖ :**

- రవాణా శాఖ రెవెన్యూ రూ. 2,463.21 కోట్లు కాగా, వృద్ధి 15.71 %

**గనులు, భూగర్భ వనరుల శాఖ :**

- గనులు, భూగర్భ శాఖ రెవెన్యూ రూ. 1,700.61 కోట్లు
- రూ. 315 కోట్ల రెవెన్యూతో ముందున్న తూర్పుగోదావరి జిల్లా

- విజయనగరం జిల్లాకు అత్యల్పంగా రూ. 30 కోట్ల ఆదాయం
- ఆదాయ ఆర్జన శాఖలు అన్నింటిలో కెల్లా అత్యధిక వృద్ధి సాధించిన గనుల శాఖ
- 2017–18 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లక్ష్యం రూ. 1,960 కోట్లు

సమీక్షలో మంత్రులు యనమల రామకృష్ణుడు, శిద్ధా రాఘవరావు, వెంకట సుజయ కృష్ణ రంగారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్ చంద్ర, వాణిజ్య పన్నులు, గనులు, ఎక్సైజ్, రెవెన్యూ, స్టాంపులు–రిజిస్ట్రేషన్, అటవీ, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.